TGERC HYDERABAD INWARD
- 5 MAR 2025
No. Sign

తేది: 28-02-2025,

సిరిసిల్ల.

**శ్రీయుత గౌరవనీయులైన**

**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమిషన్ చైర్మన్ గారికి,**

**హైదరాబాద్.**

**విషయం :** సిరిసిల్ల సెస్ పరిధిలో 10 హెచ్.పి లోడ్ కలిగిన సిరిసిల్ల చేనేత మరమగ్గాల(పవర్లూమ్) వినియోగదారులకి ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదా 85% సబ్సిడీ కరెంట్ ఇవ్వడం గురించి.

**అయ్యా,**

నా మనవి ఏమనగా, నేను **సహకార విద్యుత్ సరఫరా సంఘం లి. సిరిసిల్ల (సెస్)** వినియోగదారుడిని. గత మూడు తరాల నుండి సిరిశాల అనే పేరు కలిగిన సిరిసిల్ల ప్రాంతంలో మా పద్మశాలి కులవృత్తిగా మరమగ్గాలతోటి వస్త్రాలని ఉత్పత్తి చేస్తూ ఆసాములుగా జీవిస్తున్నాం. ఈ ప్రాంతంలో కూలికి పనిచేసే ఆసాములు(వస్త్రాలు తయారు చేసే వారు) ఎంతోమంది ఉన్నారు.

సిరిసిల్ల జిల్లాలో దాదాపుగా **1850** వస్త్ర ఉత్పత్తి దారులలో **80% మంది(ఆసాములు) 10 హెచ్.పి. లోడ్** కలిగి ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో 1999 సం. నుండి 2001 సం. వరకు 320 మంది చేనేత, కార్మికులు ఆకలి చావులతో చనిపోతే అప్పటి ప్రభుత్వం స్పందించి కుటీర పరిశ్రమల LT IV(A) కేటగిరి క్రింద 5 హెచ్.పి. లోడ్ కు 50% విద్యుత్ సబ్సిడి ఇచ్చారు. ఆ తర్వాత కాలక్రమేణ 2013-14 సంవత్సరములో 10 హెచ్.పి.ల వరకు విద్యుత్ సబ్సిడిని పెంచారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాలక్రమేణ సగటు మనిషి యొక్క జీవన పరిణామాలు మారుతున్న మా బతుకులు మాత్రం మారడం లేదు. మరమగ్గాల పై ఆధారపడి జీవిస్తున్న ఆసాములకు, కార్మికులకు ఉపాధి లేక ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు.

గత సంవత్సరం నవంబర్ నెలలో ఇ.ఆర్.సి. వారు మా చేనేత కుటీర పరిశ్రమకి 25 హెచ్పి వరకు 50% సబ్సిడి కరెంట్ ని పెంచినారు. ఇది వస్త్ర తయారీ రంగానికి శుభవార్త అయినప్పటికీ, కూలికి పనిచేసే చిన్న ఆసాములకి ఉపయోగం లేదు. వ్యాపారస్తులు సొంతగా పెద్ద ఎత్తున మరమగ్గాలు వేసుకొని వారి వ్యాపారాలు చేసుకుంటారు. కూలికి పనిచేసే ఆసాములకు(వస్త్రాలు తయారు చేసే వారికి) పని కలిపించరు. ఇప్పటికే వల సొంత కార్ఖానాలో పనిచేస్తున్న కార్మికులకు పాలిస్టర్ వస్త్రం పై పెంచిన కూలి అమలు చేస్తున్నారు. కానీ జాబ్ వర్క్ చేసే మాలాంటి ఆసాములకి తక్కువ(పాత) కూలినీ కేటాయిస్తున్నారు. ఈ రకమైన వేతనాల కారణంగా కార్మిక సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఇక భవిష్యత్తులో మేము కూడా ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నది.

కావున తమరు దయతో 10 హెచ్ .పి లోడ్ గల మా చిన్న ఆసాములపై పెద్ద మనసు చేసుకొని ఉచిత కరెంటు ఇవ్వడం లేదా 85% వరకు సబ్సిడీతో కూడుకున్న కరెంటు ఇవ్వాలని కోరుతున్నాము. మరమగ్గాల వస్త్ర ఉత్పత్తి రంగంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా ఉచిత విద్యుత్ లేదా 85% సబ్సిడి రాయితీ కల్పించాలని మా చిన్న తరహా పరిశ్రమలకు మీ సహాయ సహకార అందించాలని వేడుకుంటున్నాము.

ధన్యవాదాలు... 🙏

భవదీయ

దూస లక్ష్మయ్య

దూస లక్ష్మయ్య

ఇ.నం. 1-3-104,

అంబిక నగర్, సిరిసిల్ల,

రాజన్న సిరిసిల్ల.

సెల్: 9908754184